


# ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు

## డా.కంభంపాటి నారాయణరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జీవితం ఎంతో విలువైంది.. కష్టాలు, కడగండ్లు, కలతలకు ఎదురొడ్డి విజేతలుగా నిలుద్దాం..క్షణికావేశంలో ఆయువు తీసుకుంటే తనను నమ్ముకున్న కుటుంబానికి పుట్టెడు దు:ఖం మిగులుతుందని భారత మానసిక వైద్యుల సంఘం తెలంగాణ శాఖ రాష్ట్ర అధ్యక్షులు, ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డా.కంభంపాటి నారాయణరావు అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ఖమ్మం ఐఎంఏ హాల్‌లో భారత మానసిక వైద్యుల సంఘం తెలంగాణ శాఖ, ఖమ్మం ఐఎంఏ, మమత మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో డిబేట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ... భారత దేశంలో ఏటా కనీసం లక్షమందికిపైగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఒక్క 2022లోనే మన దేశంలో 1,70,000 మంది ఆత్మహత్య చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి లక్ష మందికి సగటున 12 మంది ఆత్మహత్య చేసుకుంటుంటే, దక్షిణ భారతదేశంలో ఈ సంఖ్య ఎక్కువగా ఉంది. తెలంగాణలో లక్షకు 26 మంది, ఆంధ్రప్రదేశ్‌లో లక్షకు 17 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాలు చెప్తున్నాయని డా. కంభంపాటి అన్నారు. సార్క్‌దేశాలైన భారత్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల్లో ప్రతీ లక్ష మందిలో 8 నుండి 50 మంది దాకా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిందనీ, ప్రపంచవ్యాప్తంగా భారతదేశం 45వ స్థానంలో ఉండగా, శ్రీలంక 12వ స్థానంలో ఉందన్నారు. ఆత్మహత్యలకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ, ముఖ్యంగా ప్రేమ అనుబంధాల వైఫల్యం, ఆత్మీయులను కోల్పోవడం, కుటుంబ కలహాలు, అవాంఛిత గర్భం, వరకట్న వేధింపులు, నయంకాని జబ్బులు, అనారోగ్యం, తీర్చలేని అప్పులు, ఆస్తినష్టం, పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం, ఉన్నవారికి లేనివారికి మధ్య పెరుగుతున్న అంతరాలు, ఆర్థిక బ్బందులు, రాజకీయ అస్థిరత, మతపరమైన విద్వేషాలు, సైద్ధాంతిక కారణాలు, హీరోలపై మితిమీరిన అభిమానం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హెూదాను కోల్పోవడం, నిరుద్యోగం పురుగు మందుల అందుబాటు, అనువంశిక, జన్యులోపాలు, కుటుంబంలో ఏవరి అండదండలు లేకపోవడం వారిని సరిగ్గా పట్టించుకోలేకపోవడం మోసపోవడం మతిస్తిమితం సరిగ్గా లేకపోవటం మద్యానికి బానిస కావడం, భార్య భర్తల మధ్య గొడవలు పడడం ఒకరినొకరు అర్థం చేసుకొకపోవడం తదితర కారాణాలతో ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత మానసిక వైద్యుల సంఘం తెలంగాణ శాఖ రాష్ట్ర అధ్యక్షులు, ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డా.కంభంపాటి నారాయణరావుతో పాటు అంతర్జాతీయ ఆత్మహత్యల నిరవాణ సంస్థ భారత ప్రతినిధి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా.రావులపాటి సతీష్‌బాబు, ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీ హెచ్ఓడీ, ఐఏపీపీ తెలంగాణ అధ్యక్షులు ప్రొ.ప్రమోద్‌కుమార్, ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా.వీరేందర్ చిట్టె, డా.వి.శివకృష్ణ, కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొ., తెలంగాణ మానసిక వైద్యుల సంఘం ఈసీ మెంబర్ డా.ప్రశాంత్, మమత మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్లు డా.గీతాంజలి, డా.శ్రీదివ్యరెడ్డి, డా.అమిత్, చేయూత ఎన్‌జీఓ ప్రతినిధి డా.ప్రణహిత్‌రెడ్డి ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి చెందిన పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్న యువ వైద్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డా.జితేంద్ర, డా.వినయ్‌కాంత్ తేజ, డా.ప్రణతి, డా.మౌనిక, డా.ప్రీతి యార్లగడ్డ, డా.ప్రసన్నకుమార్, డా.హారిక మద్దాని, డా.ఆయుషి, డా.నిహారిక శాఖమూరి, డా.అల్లాడి వినయ్‌కుమార్, డా.శ్రీకర్ తదితరులు పాల్గొని తమ సందేశాలను వినిపించి, ఆత్మహత్యలకు పాల్పడేవారిని కాపాడుకుందామన్నారు.